ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం | 13 మార్చి, 2025 | పేజీలు : 08

# వడదెబ్బపై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

## ములుగు జిల్లా డిఎంహెచ్‌వి గోపాలరావు



**ప్రజాపక్షం/వాజేడు :** ప్రజలు ఎండాకాలంలో వడదెబ్బ పై జాగ్రత్తలు తీసుకోవాలని ములుగు జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు అన్నారు. ములుగు జిల్లా వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బుధవారం తనిఖీ చేసి హాజర్ పట్టికను పరిశీలించారు. వైద్యశాలలో సిబ్బంది ఇచ్చే సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే వైద్యశాలలో కాన్పులు ఎక్కువ కావాలని, క్షయ వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి నెలసరి మందులు అందజేయాలని అన్నారు. ఎండాకాలంలో వడ దెబ్బతో గురికాకుండా ముందు గా జాగ్రత్తలు తీసుకోవాలని ఆశ కార్యకర్తల దగ్గర ఓఆర్ఎస్ ప్యాకెట్ అందుబాటులో ఉంచుకోవాలని, వలస కూలీలు వద్దకు వెళ్లి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకోగలరని వైద్యాధికారికి తెలియపరచాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్హెచ్ఓ కోరం క్రాంతి కుమార్, వాజేడు, పేరూరు వైద్యాధికారి మధుకర్, రాహిల్, యోషిత, తరుణ్, వైద్య సిబ్బంది సిబ్బంది వెంకటరమణ, కోటిరెడ్డి, అనూష, భాగ్యలక్ష్మి, మానస, శిరీష, లకం, ఉన్నారు.

# పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన కలెక్టర్

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర పోలీస్‌వేల్ఫేర్ సోసైటి ద్వారా సిద్దిపేట పొన్నాల శివారులో పోలీస్ కన్వేన్షన్ సెంటర్ ఎదురుగా నూతనంగా నిర్మించిన ఇండియన్ అయిల్ పెట్రోల్ బంక్‌ను జిల్లా కలెక్టర్ మనుచౌదరి, పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధలు ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మనుచౌదరి, సిపి అనురాధలు మాట్లాడుతూ పోలీస్ పెట్రోల్ పంపులో డిజిల్. పెట్రోల్ ఏలాంటి కల్తి లేకుండ క్వాలిటీ, క్వాంటిటీ ఉంటుందన్నారు. సిద్దిపేట పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు పరిసర గ్రామాల ప్రజలు పెట్రోల్, డిజిల్ పోసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ పెట్రోల్ బంక్ ద్వారా వచ్చే ఆదాయం పోలీస్ డిపార్టుమెంట్ సిబ్బంది వేల్పేర్ కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు తెలిపారు. పోలీస్ కన్వేన్షన్ సెంటర్ పోలీసు కుటుంబసభ్యులకు మెయింటెన్స్ ఖర్చులు ఇతరులకు అందుబాటులో ఉండేలా ధరలు నిర్ణయించినట్లు తెలిపారు. అందరు పోలీస్ కన్వేన్షన్ సెంటర్, పెట్రోల్ బంక్‌ను వినియోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ డిసిపి సుభాష్, ఎసిపిలు మధు, పురుషోత్తంరెడ్డి, సతీష్, రవీందర్, సిఐలు కిరణ్, శ్రీధర్, రాజేశ్ రామకృష్ణ, వాసుదేవరావు, ఉపేందర్. విద్యాసాగర్, రవీందర్‌రెడ్డి, నితిన్‌రెడ్డి పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# వ్యవసాయ క్షేత్రాల పరిశీలన

**ప్రజాపక్షం/కౌడిపల్లి:**వరి పంటకు సాగునీటి విషయమై రైతుల్లో అవగాహన పెంపొందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కౌడిపల్లి మండలంలో పర్యటించి మమ్మద్ నగర్ గ్రామ పరిసర ప్రాంతాల్లో ఇరిగేషన్ ఆయకట్టు ద్వారా యాసంగి వరి పంటల పండిస్తున్న వ్యవసాయ క్షేత్రాలను కలెక్టర్ పరిశీలించి బోరుబావుల కింద సాగవుతున్న వరి పైరు ఏ స్థితిలో ఉంది. సాగునీటి లభ్యత ఏ మేరకు అందుబాటులో ఉంది. వరి పంట దిగుబడులు చేతికి వచ్చేందుకు ఇంకా ఎంత సమయం పడుతుంది. ఎన్ని తడులు నీరు అవసరం అవుతుంది. గాతేడాది యాసంగిలో పంటల పరిస్థితి ఎలా ఉండింది. ఏ రకం ధాన్యం సాగు చేస్తున్నారు. తదితర అన్న అంశాలను క్షేత్రస్థాయిలో ప్రస్తుత వరి పంట సాగునీరు అందే పరిస్థితి వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. పై మండలాలలో ఎన్ని ఎకరాల వరి పంట సాగు చేశారు. విస్తీర్ణం వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. కాగా, కనీసం వచ్చే యాసంగి సీజన్లో నైనా సాగునీరు వనరుల లభ్యతను బట్టి తగిన పంటలు వేసుకునేలా చైతన్యపరచాలని సూచించారు. ముఖ్యంగా బోరుబావులపైనే ఆధారపడి పంటలు పండిస్తున్న రైతులకు భూగర్భ జలాల పరిస్థితి గురించి వివరిస్తూ, రబీలో పూర్తి విస్తీర్ణంలో వరి పంట వేయకుండా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకునేలా తరువాయి 2లో

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం



## సంగారెడి కలెక్టర్ వల్లూరు క్రాంతి

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. బుదవారం కంది మండలం చేర్యాలలో నిర్మిస్థున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగంగా సాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కంది మండలం ఓ పైలెట్ ప్రాజెక్టుగా చేర్యాల గ్రామాన్ని ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కావడంతో జిల్లా స్థాయి అధికారుల నిఘా ఉంచి పనులు వేగవంతం జరిగేలా చూస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో 65 ఇళ్లు మంజూరు తరువాయి 2లో

# వ్యాధి నిరోధక టీకాలు అందించాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు

**ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి :** ప్రభుత్వ హాస్పిటల్‌లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు. వరంగల్ ఆరోగ్య ఉప కేంద్రం ధర్మారం , ఆరోగ్య ఉప కేంద్రం మహేశ్వరం అంగన్వాడి సెంటర్ లలో పర్యటించి వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్‌లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని, ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని, ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు కోరాకు నిర్మించారన్నారు. సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలన్నారు. వైద్యాధికారులు , సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేశారు. సమయపాలన పాటించని ఉద్యోగులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్వాడి సెంటర్లో పిల్లల ఆరోగ్య స్థితిని పరిశీలించి అంగన్‌వాడీ సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డిఐఓ డాక్టర్ ప్రకాష్, డెమో అనిల్ కుమార్, ఆరోగ్య ఉప కేంద్రాల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# 40వ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ నగరంలో 40 వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులు చేపట్టడానికి నిధులు మంజూరు చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేకు డివిజన్ కార్పోరేటర్ మరుపల్ల రవి వినతిపత్రం అందచేశారు. డివిజన్‌లో కొత్తగా వెలుస్తున్న కాలనీల్లో కరంటు స్తంభాలు లేక కొన్ని కరంటు స్తంభాలకు లైట్లు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. 25 కరంటు స్తంభాలు, 40 విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని డివిజన్‌లో ఉన్న ముకుంద లే ఔట్ పార్కులు ప్రజలు నడవడానికి వాకింగ్ ట్రాక్ లేదని, ఓపెన్ జిమ్ ఏర్పాటుచేయాలన్నారు. చలివేంద్రాలు ఏర్పాటుచేయాలని కోరారు. దీనిపై కమిషనర్ స్పందించి సంబంధి అధికారులకు తెలియచేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ప్రభుత్వ అధికారులపై చర్య తీసుకోవాలి : పెద్ది

## నర్సంపేట మాజీ శాసన సభ్యుడు సుదర్శన్ రెడ్డి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట ప్రాంతంలో జరుగుతున్న సంఘటనలకు, కాంగ్రెస్ ప్రభుత్వ నేతల భూ కబ్జాలకు పోలీస్ అధికారులు సహకరిస్తున్నరని, సామాన్యుడుకి న్యాయం అందడం లేదు, తప్పుడు కేసులు పెడుతూ భయపెడుతున్నారని, కొత్తగావచ్చిన సిపి, డీసీపీ, కలెక్టర్ నర్సంపేట ప్రాంతంలో జరగుతు న్న సంఘటనల మీద ఒక రోజు సమీక్ష చెయ్యాలని నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ భూ కబ్జాలకు రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ అధికారులు సహాయం చేయడం తోనే మంగళవారం రోజు జరిగిన రెండు సంఘటనలు వాటికి ఆదికారులు బాధ్యత వహించాలన్నారు. ఆ కబ్జాల భూమిలో రెవిన్యూ, మున్సిపల్ , పోలీస్ అధికారులు వాటా దారులే అని ఆరోపించారు. కోర్టు తీర్పును కూడా పరిగణన లోకి తీసుకోకపోవడం అంటే వారి పనితీరుకు నిదర్శనమని, 13 మార్చి వరకు స్టేటస్ కో ఉన్న కూడా ఎందుకు పటించించుకోలేదన్నారు. రోడ్డు క్లోజ్ చేస్తే పోలీస్ బారికేడ్ ఎలా పెడతారని, నేను ఎంఎల్ఏ గా ఉన్నపుడు ప్రభుత్వ భూమిలో ఉన్నవారికి క్రమబ్ధికరిచాలి అని అసెంబ్లీలో మాట్లాడిన విషయని గుర్తుచేశారు. చాలా కాలం నుండి నర్సంపేటలో నివాసం ఉంటున్న పేద ప్రజల భూములపైన లోపాలను ఎత్తి చూపి భూ కబ్జాలకు పాల్పడుతున్నారని. ఇప్పటికైనా ఎంఎల్ఏ మాధవరెడ్డి ప్రజల పక్షాన నిలబడి, వాటా దారులు అయినా ప్రభుత్వ అధికారుల పై చర్య తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు భూధందాలో అధికార కాంగ్రెస్ పార్టీ, రెవిన్యూ ,మున్సిపాలిటీ అధికారులు సిండికేట్ గా మారి, సర్వే నెంబర్ 111 ,702 అసైన్డ్ బూములు నర్సంపేట పట్టణంలో 60 శాతం ఉన్నాయని, 702 భూమిలో 15 రోడ్లు వున్నాయి పోలీసు అధికారులు భారీ గేట్లు పెడుతరని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ ఛైర్మన్ రామస్వామి నాయక్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవిందర్‌రెడ్డి , పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి , బిఆర్టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజ్, ఖానాపూర్ మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మాజి మార్కెట్ ఛైర్మన్ బత్తిని శ్రీనివాస్ , మాజీ కౌన్సిలర్స్ మండల శ్రీనివాస్, పైస ప్రవీణ్, బండి రమేష్, నాగిశెట్టి ప్రసాద్, క్లస్టర్ బాధ్యులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అసమర్ధత వల్ల నిధులు నిలిచిపోతున్నాయి

### బిజెపి మాజీ మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి

**ప్రజాపక్షం/ కమలాపూర్:** మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధీ పథకం కింద కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ మంజూరు చేసినటువంటి ఇంటర్నల్ సిసి రోడ్డు పనులను మండలంలోని ఉప్పల్ గ్రామంలో కమలాపూర్ మండలం మాజీ బిజెపి అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కమలాపూర్ మండలం అభివృద్ధే లక్ష్యంగా బండి సంజయ్ కోటి 17 లక్షల ఇంటర్నల్ సిసి రోడ్ వర్క్ లను కమలాపూర్ మండలానికి గత జనవరిలో కేటాయించడం జరిగిందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారత ప్రభుత్వం గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేస్తున్నది కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామపంచాయతీలకు రావాల్సిన నిధులు తెలంగాణ రాష్ట్ర అసమర్ధ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో నిధులు నిలిచిపోయాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలు అమలు పూర్తిగా చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపిటిసి బండారి సుధాకర్, మాజీ వార్డు సభ్యులు చిట్టి సుందరయ్య, దండబోయిన శ్రీనివాస్, మేడిపల్లి రాజు, పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** నేడు జనగామ కలెక్టర్ కార్యాలయం ముందు రైతు సమస్యలపై జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ మండల నాయకులు వడ్లకొండ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రభుత్వానికి ముందు చూపులేకపోవడంతో వరి, మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయన్నారు. కావున తక్షణమే ప్రభుత్వం, అధికారులు స్పందించి ప్రాజెక్టుల ద్వారా చెరువులు, కుంటలు నింపాలన్నారు. అదేవిధంగా ఎండిన పంట పొలాలకు అధికారుల బృందం సర్వేచేసి ఎకరాకు రూ.50వేల నష్టపరిహారం చెల్లించి రైతులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎస్సీవర్గీకరణ రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలి

### ప్రజా దండోరా జాతీయ అధ్యక్షుడు రవి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** గ్రూపు పరీక్షల ఫలితాలలో ఎస్సీవర్గీకరణరిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని ప్రజా దండోరా జాతీయ అధ్యక్షుడు అందే రవి అన్నారు. ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, ఎం ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ పాత గ్రౌండ్ లో నిరసన దీక్షలు రెండవ రోజు చేరుకున్నాయి. దీక్షలు దళిత రత్న, ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి, మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కళ్ళేపెల్లి ప్రణయ్ దీప్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా డిబిడిపిఎస్, ప్రజా దండోరా జాతీయ అధ్యక్షుడు అందే రవి మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్ మాదిగ రెండవ రోజు నిరసన దీక్షల కార్యక్రమాన్ని నిర్దేశించి మాట్లాడుతూ గ్రూప్ పరీక్షల ఫలితాలను లలో ఎస్సీ వర్గీకరణ బిల్లును అమలు చేయాలని, వీటిని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్న ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎస్ఎఫ్ విద్యార్థులు శాంతియుత రిలే నిరాహార దీక్షలు చేస్తుండగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడని తీవ్రంగా ఖడిస్తున్నామన్నారు. ప్రజా ఉద్యమాలుగా 30 సంవత్సరాలుగా పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో సామాజిక ఉద్యమం సమాన పంపిణీ దిశగా జరుగుతుండగా అసెంబ్లీలో వర్గీకరణ బిల్లు తక్షణమే అమలు చేసి ఇటీవల వెలువడిన గ్రూప్ 1, 2, 3 ఫలితాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును అమలు చేయాలని నిరాహార దీక్ష నుండి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమావంలో ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు దామెర సుధాకర్ , డిపి డిపిఎస్ డివిజన్ నాయకులు, రాజు ఉప్పన్న, యాకయ్య, సంజీవ కుమార్, సుజాత, స్వప్న, మంజుల, నిర్మల చారి తదితరులు పాల్గొన్నారు.

## 15న కెయుసిలో రౌండ్ టేబల్ సమావేశం



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** యుజిసి నూతన ముసాయిదా, డిటెన్షన్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిడిఎస్‌యు నాయకులు డిమాండ్ చేశారు. పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయంలో విలేకరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ యుజిసి నూతన ముసాయిదాలు యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తికి పెనుముప్పుగా మారిందని, ఈ ముసాయిదాలను వెనక్కి తీసుకోవాలని, ఎన్ ఈ పి 2020 లో భాగమైన డిటెన్షన్ విధానాలు బడుగు బలహీన వర్గాలకు విద్యను దూరం చేసే విధంగా ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు శ్రామికులను తయారు చేయాలనే కుట్రలో భాగంగానే డిటెన్షన్ విధానాలను తీసుకు వచ్చిందని,రానున్న అసెంబ్లీ సమావేశంలో ఎన్ ఈ పి 2020 ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయబోమని తీర్మానం చేయాలని పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ అంశాలపై 15న శనివారం కాకతీయ యూనివర్సిటీ జాఫర్ నిజాంహాల్ లో రౌండ్ టేండ్ సమావేశం ఏర్పాటు చేయడంజరిగిందని, దీనిలో వక్తలుగా టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి భోగేశ్వర్ సార్, పిడిఎస్‌యు జాతీయ నాయకులు పి. మహేష్ రాష్ట అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, పొడపాంగి నాగరాజు, పూర్వ జిల్లా అధ్యక్షులు, రాచర్ల బాలరాజు పాల్గొంటున్నారని, ఈ రౌండ్ టేండ్ సమావేశంలో అన్ని విద్యార్థి సంఘాలు పాల్గొని యూజీసీ నూతన ముసాయిదాలు,డిటెన్షన్ విధానాలపై వాళ్ళ అభిప్రాయాలను వ్యక్తం చేయవలసిందిగా కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా కోశాధికారి పవన్,సభ్యులు రాజేష్, అనిల్, గణేష్ పిడిఎస్యూ విద్యార్థులు రతీష్,వినయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం

(మొదటి పేజీ తరువాయి)

కాగా 12 ఇళ్లు బెస్మిట్స్ స్థాయిలో ఉన్నట్లు ప్రస్తుతం మూడు నిర్మాణ స్థాయిలో ఉన్నట్లు అధికారుల బృందం వీటిని పరిశీలించింది. ఈ సందర్భంగా కలెక్టర్ తనిఖీ చేసి పనుల నాణ్యత నియమ నిబంధనలు పాటించాలన్నారు. ఇల్లు పూర్తిగా లేని అర్హులైన నిరుపేద లబ్దిదారులకు ప్రభుత్వం ఇండ్లు నిర్మించి అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఇండ్లను 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించాలని కలెక్టర్ తెలిపారు.

**మోడల్ హౌస్‌ను పరిశీలించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు**

కంది మండలం కేంద్రం లోగృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన మోడల్ హౌజ్ ను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు బుదవారం పరిశీలించారు. మోడల్ హౌస్ నిర్మాణం పనులు వేగంగా పూర్తియ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. మిగితా ఇండ్ల నిర్మాణం పనులు కూడా వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. లబ్దిదారులకు ప్రభుత్వం పూర్తిగా ఇండ్లు నిర్మించి ఇస్తుండడంతో పథకం అమలు మరింత వేగంతో అవుతుందన్నారు. ప్రభుత్వ విదానాలు ఇది నిదర్శనం అన్నారు. లబ్దిదారులకు వీటి ప్రయోజనాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పైలెట్ ప్రాజెక్టులో నీటిపారుదల వసతి మౌళిక వసతులు కల్పనతో పాటు ఇంటి పరిసరాలు మంచినీటి సరపరా మురుగు నీటి పారుదల వ్యవస్థ విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్దిదారులకు ఇండ్ల పథకంపై అవగాహన కల్పించి వారి ఇండ్ల నిర్మాణం మెరుగుపరిచేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ చలపతిరావు , ఏఈ మాదవరెడ్డి, తాహసీల్దార్, విజయలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రాల పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సహించాలని అన్నారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకునేలా చూడాలని, క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ ఆంజనేయులు ఆర్ఐ శ్రీహరి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** నేడు జనగామ కలెక్టర్ కార్యాలయం ముందు రైతు సమస్యలపై జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ మండల నాయకులు వడ్లకొండ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రభుత్వానికి ముందు చూపులేకపోవడంతో వరి, మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయన్నారు. కావున తక్షణమే ప్రభుత్వం, అధికారులు స్పందించి ప్రాజెక్టుల ద్వారా చెరువులు, కుంటలు నింపాలన్నారు. అదేవిధంగా ఎండిన పంట పొలాలకు అధికారుల బృందం సర్వేచేసి ఎకరాకు రూ.50వేల నష్టపరిహారం చెల్లించి రైతులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థినులకు దుప్పట్ల పంపిణీ



**ప్రజాపక్షం/నెక్కొండ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి, విద్యార్థినుల కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థినులకు మండల విద్యాధికారిణీ వి రత్నమాల పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్ద కోరుపోలు లోని కస్తూరిబా ఆశ్రమ పాఠశాలలో ఆమె విద్యార్థినులకు దుప్పట్లు శానిటరీ తదితర వస్తువులు పంపిణీ చేసిన సందర్భంగా ఆమె అన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థినిలచే నిర్వహించిన సెల్ఫ్ డిఫన్స్ కార్యక్రమం పలువురీని ఆకర్షించింది. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణీ రజిత, విజయశ్రీ, లక్ష్మి ,అనిత, రజిత, భార్గవి, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# కోలం ఆదివాసీ ప్రజలను విడుదల చేయాలి

### తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్



**ప్రజాపక్షం/గూడూరు:** నిజనిర్ధారణ చేయకుండా అమాయక కోలం ఆదివాసి ప్రజలను అక్రమంగా అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ డిమాండ్ చేశారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా మండలంలోని కోమురంభీం కాలని బోల్లి సారయ్యఅధ్యక్షతన సమావేశం జరిగింది.ఈసమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ మాట్లాడుతూ కోమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని రింగారిట్ గ్రామంలో గత వారం రోజుల కిందట గ్రామ పటేల్ కోవజంగు కోవ రాములను ఆడవి నరికారని రేపంతో భయభక్తులకు గురిచేస్తూ అక్రమంగా అరెస్టు చేసీన అమాయక ఆదివాసీలను అటవీశాఖ అదికారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బేషతురుగా వెంటనే విడుదల చేయాలని వారిపై పెట్టిన అక్రమ కుసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈసందర్భంగా అటవీశాఖ అదికారుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నట్లు తెలిపారు. అమాయక ఆదివాసీలను అక్ష్యంగా టార్గెట్ చేసీ టైగర్ జోన్ ఓపెన్ క్యాస్టల పెరుట అదివాసి గ్రామాలను తరలించే కుట్రచేస్తూన్నారని అన్నారు.ఇటువంటి చర్యలుకు పాల్పడితే ఆదివాసులు ఊరుకోరని అడవిని నమ్ముకోని బతికే వాళ్ళు అగవి నాశణం చేసే పని ఎప్పుడు కూడా చేయరని కానీ కోవ రాము కోవ జంగు అనే అమాయక కోలం ఆదివాసీల ముమ్మాటి అక్రమ అరెష్టు అని అన్నారు. మంగళవారం తుడుం దెబ్బ నాయకులు వెళ్లి సంఘటన స్థలానికీ వెళ్లి పరిశీలించి సందర్శించగా అక్కడ ఎటువంటి అడవిని చెట్లను నరికేసీన అనవాళ్ళు కూడా లేవని కేవలం మేకల గోర్రెల కాపరులు కోట్టిన పోదల్లు ఉన్నాయని దానికి బిట్ మరియు సేక్షన్ అధికారులు డి ఎఫ్ ఓ దగ్గర వెళ్ళి మాట్లాడి పంపుతామని మాయ మాటాలు చెప్పి తీసుకెళ్ళి వారిని అన్యాయంగా అరెస్టు బలవంతంగా అరెస్టు చేసీ జైలుకు పంపడం ఇది హేయమైన చర్యగా భావిస్తూ తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.వారిని వెంటనే విడుదల చేయకుంటే మాత్రం జీల్లా అటవిశాఖ కార్యలయాన్ని ఆదివాసి ప్రజలతో ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తుడం దెబ్బ రాష్ట్ర పడిగ నాగేశ్వారావు జిల్లా జేఎసి చైర్మన్ కోట్టెం ముఖర్జీ దోర మంగయ్య మల్లేష్ నాగేష్ సునిల్ రాజు సురేష్ సురేందర్ ఎర్రయ్య తదితరులు పాల్గోన్నారు.

# మాజీ మంత్రి హరీష్‌రావును విమర్శించడం సిగ్గుచేటు

### మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మాజీ మంత్రి హరీష్‌రావును వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విమర్శించడం సిగ్గుచేటు అని మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి,నన్నపునేని నరేందర్ అన్నారు.బుధవారం హనుమకొండలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ సమయంలో రాజేందర్ రెడ్డి చేతిలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతిలో పిస్టల్, రైఫిల్ ఉందన్న విషయం మర్చిపోవద్దని, మీరు , మీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను విమర్శిస్తున్నారు. కానీ ఇదే కేసీఆర్ ఉద్యమించకపోతే మీకు, మీ ముఖ్యమంత్రికి పదవులు ఎక్కడివి అని ప్రశ్నించారు. రాజేందర్ రెడ్డి నువ్వు, నీ రేవంత్ రెడ్డి... మీరు ఇద్దరు కూడా ఉద్యమ సమయంలో ఉద్యమ ద్రోహులకు సద్దులు కట్టారు అని, ఉద్యమానికి ద్రోహం చేశారు అని, ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేశారు అన్నది మర్చిపోవద్దు... తెలంగాణ సమాజం మర్చిపోదు అన్నారు. మీరు మానుకోట ఘటన జరిగినప్పుడు మీరు ఎక్కడ ఉన్నారని,మోడీ కోవర్టు అయిన రేవంత్ రెడ్డి ఎక్కడ ఉన్నారని అని ప్రశ్నించారు.నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ పార్టీ 25 ఏండ్ల పండుగకు ఓరుగల్లు వేదిక కానుందని, తమ పార్టీ పుట్టిన రోజుకు వరంగల్ వేదిక కావడం ఆనందంగా ఉందని, తెలంగాణ ఉద్యమంలో వరంగల్‌ది ప్రత్యేక స్థానం, కేసీఆర్ లేని తెలంగాణ ఉద్యమాన్ని ఊహించలేం అని, చరిత్ర కలిగిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ ప్రపంచమే అబ్బురపోయేలా సభలు సమావేశాలు నిర్వహించిందని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన పార్టీ బీఆర్ఎస్, 25 ఏండ్ల పండుగను వరంగల్ వేదికగా నిర్వహించుకోనుండగా... ఇలా చిల్లర మాటలు మాట్లాడడం సబబు కాదు... రాజకీయాల్లో ఇది మంచి పరిణామం కాదు... మీ పార్టీ గురించి, మీ నాయకుల గురించి మేము కూడా మాట్లాడగల్గుతాం.. కానీ రాజకీయాల్లో విమర్శలకు ఓ హద్దు ఉంటుంది, బీఆర్ఎస్ పార్టీ కి ఒక చరిత్ర ఉంది.. 25 ఏండ్ల పండుగ జరుపుకొంటున్న వేళ ఇలా విమర్శలు చేయడం మీ విజ్ఞతకే వొదిలేస్తున్నాం అని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేని పరిస్థితి మీకుందని, మీ ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరగలేకపోతున్నారని, కేవలం 15 నెలల్లోనే తీవ్రమైన వ్యతిరేకత కాంగ్రెస్ పై వస్తోంది అని, ప్రజలకు నీరు కూడా అందించలేకపోతున్నారని, రైతులకు సాగు నీరు దిక్కులేదు అని, నిర్మించిన ప్రాజెక్టులకు రూ.5 కోట్ల నిర్వహణ నిధులు విడుదల చేయలేని అసమర్థులు మీ మంత్రులు అని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ 15 నెలల్లో చేసిన అవినీతిపై కేసులు కోర్టుల్లో నడుస్తున్నాయని, హైకోర్టులు నోటీసులు ఇస్తే కూడా సమాధానం లేదు అని, మంత్రులు ధాన్యం కొనుగోళ్లలో అవినీతి సొమ్ము వాటాలపై కేసులు కూడా నడుస్తున్నాయని, ఇసుకకు గోదావరి, వరంగల్ కేంద్రం... నాడు బీఆర్ఎస్ హయాంలో కేటీఆర్ నాయకత్వంలో సంవత్సరంలో 1250 కోట్ల రూపాయల ఆదాయం, కానీ నేడు ఇసుక మేటల్లో కాంగ్రెస్ నాయకుల వాటాల వల్ల ఆదాయం 150 నుంచి 200 కోట్లు దాటడం లేదు అని చెప్పారు.నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ త్యాగాలు చేసిన నాయకులు కేసీఆర్, హరీష్ రావులను అంటే ఉద్యమకారులు, ప్రజలు ఎవరూ ఊరుకోరు అని హెచ్చరించారు. తమ హయాంలో వాడవాడలా రోడ్లు, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి , కాళోజీ కళాక్షేత్రం, ఇన్నర్ రింగ్ రోడ్డు, నయిమ్‌నగర్ నాలా, వేల కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేశాం. మీరు ఏం చేశారో అంచనా వేసుకో... నేర్చుకో...ప్రజాక్షేత్రంలో అనుభవపూర్వకంగా తెలుసుకో...అని హితవు పరికారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు నాగూర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాదవరెడ్డి, నాయకలు జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్, సారంగపాణి, నయీమొద్దీన్, రవీందర్ రావు, నార్లగిరి రమేష్, యాదగిరి, జానకి రాములు, రాజు, పరుశురాములు, ఖలీల్, మహేష్, రఘు, శ్రీధర్, ప్రశాంత్, వెంకన్న, యాకుబ్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ జెడ్‌పిహెచ్‌ఎస్‌లో బేటీ బచావో బేటీ పడావో

**ప్రజాపక్షం/మరిపెడ:**జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మరిపెడ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం బయగాని రామ్మోహన్ ఆధ్వర్యంలో మంగళవారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ బాలికలు విద్యను అభ్యసించడం ద్వారా వారి కుటుంబాన్ని సమాజాన్ని అభివృద్ధిలోకి తీసుకురావాల్సినటువంటి సామర్థ్యం పెంపొందుతుందన్నారు. బాలికలను బతకనిద్దాం..బాలికలను చదవనిద్దాం అని ఆయన అన్నారు. విద్యార్థులు కూడా మాట్లాడి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కవిత, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ మహేశ్వరి, జెండర్ సెషలిస్టులు అరుణ, సౌజన్య, ఫైనాన్స్ లెటరసి స్పెషలిస్ట్ సంధ్యారాణి ముక్తు భారత్,లింగ సమానత్వం, వాల్యవివాహాలు, మానవ అక్రమ రవాణా, సైబర్ క్రైమ్, పోక్సో యాక్ట్ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఏమైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్లు 181 100 1098 1930 14567 కు కాల్ చేసి తెలియజేయాలని ఈ నెంబర్లు 24గంటలు పనిచేస్తాయన్నారు. పిర్యాదు చేసిన గంటలో సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## మానవత్వం చాటుకున్న తిమ్మంపేట దామెర శారోన్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని తిమ్మంపేట హెచ్ఎం దామెర శారోన్ మానవత్వం చాటుకోవడం జరిగింది. మండలంలోని లక్ష్మి నాయక్ తండాలో చిట్టిబాబు అనే వ్యకి యాక్సిడెంట్‌లో మృతిచెందడం జరిగింది. మృతునికి కుమారుడు, ఒక కుమార్తె ఉండగా కుమారుడు తిమ్మంపేట పాఠశాలలో 6వ తరగతి చదువుతుండగా విషయం తెలుసుకున్న హెచ్ఎం శారోన్ చలించి వారి కుటుంబానికి దైర్యం చెప్పి 25కేజీల రైస్ బ్యాగును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంకేశ్వరపు హరిప్రసాద్, జహీరుద్దీన్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/ఖానాపూర్:**మండలంలోని మంగళవారిపేట ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్వయం పరిపాలనను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులుగా మారి బోధించడం పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా భూక్య శ్రావణి, ఎంఈఓగా గూగుల్ అవుతూ సిరి, ఉపాధ్యాయినిగా వైష్ణవి, నిహారిక, యమున, రష్మి, శ్రీ చంద్ర, శ్రేయస్లీ, ఉపాధ్యాయులుగా శివ షారుణ్ పావుల్, పిటీలుగా విష్ణువర్ధన్ ప్రణీత్‌లు వ్యవహరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భూక్య విజయలక్ష్మి, ఉపాధ్యాయులు నీలం అరుణ, అలువాల బిక్షపతి, ఆంగోతు హుస్సేన్, యాప రంజిత్‌లు పాల్గొన్నారు.

## మా తండ్రిని పెన్షన్ డబ్బులు అడగలేదు

**ప్రజాపక్షం/కమలాపూర్:**మా తండ్రియైన పిల్లల నారాయణ పత్రిక విలేకరులతో చెప్పిన మాటలలో వాస్తవం లేదని తన కుమారులైన పిల్లల జయ ప్రకాష్, పిల్లల కుమారస్వామి, పిల్లల అశోక్ గౌడ్ అనే ముగ్గురు అన్నదమ్ములు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తండ్రికి సంబంధించిన రూ. 10 లక్షలు, వారి తండ్రి నారాయణ బ్యాంక్ అకౌంట్ లో ఉండగా వారి సోదరుడైన పిల్లల వెంకటేశ్వర్లు రూ. 5 లక్షల పదివేలు తన అకౌంట్ లో వేసుకున్నాడని, ఆ డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని తన తండ్రి నారాయణ తో కావాలనే ఫిర్యాదు చేయించినట్లు వారు పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ మాజీ సర్పంచులు అరెస్ట్

**ప్రజాపక్షం/రేగొండ:** రేగొండ మండలం లోని బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ లను పోలీసులు ముందస్తు అరెస్ట్ లు చేయడం సరి కాదు అని పెద్దంపల్లి మాజీ సర్పంచ్ పసుల ప్రియాంక రత్నాకర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ పంచాయతీ ల పెండింగ్ బిల్లు లపై కాంగ్రెస్ ప్రభుత్వాన్నిని లదిస్తారని తెలిసి ముఖ్యం మంత్రి రేవంత్ రెడ్డి మాజీ సర్పంచ్ లను అరెస్ట్ లు చేయడం సరి కాదు అని ఈ లాంటి సిగ్గు మాలిన పనులు పాల్పడితే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు రాస్తా రోక్కోలు నిర్వహించి ఆందోళన లు చేపడుతమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అరెస్ట్ లో లింగాల మాజీ సర్పంచ్ రాజేశ్వరి, మహేందర్ లు ఉన్నారు. మా సర్పంచ్ పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వానికి ఎన్ని సార్లు మోరపెట్టుకున్న, దున్న పోతు మీద వాన పడ్డ చెందంగా ఉంది అన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో కాకతీయ వారసుల ఉత్సవానికి వినయ్ భాస్కర్



**ప్రజాపక్షం/హనుమకొండ :** ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ కేంద్రంగా జరిగే ప్రసిద్ధ ఫాగున్ మడాయి ఉత్సవానికి ప్రస్తుత కాకతీయ వారసుడు మహారాజా కమల్ చంద్ర భంజ్ దేవ్ కాకతీయ ఆహ్వానం మేరకు మాజీ చీఫ్ విప్, హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ హాజరయ్యారు. వరంగల్ నుండి వెళ్లి బస్తర్‌లో మలి కాకతీయ సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసిన అనంతరం అక్కడి కాకతీయ పాలకులు నిర్మాణం చేసిన ఆలయాలను మహారాజ కమల్ చంద్ర తో కలిసి సందర్శిచారు. ముందుగా మహారాజా బస్తర్ తో కలిసి దంతేవాడలోని శక్తిపీఠమైన శ్రీ దంతేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా ఎంతో ప్రాముఖ్యత ఉన్న ఆలయాలను దర్శించుకోవడం, స్థానిక ప్రజల ఆదివాసీ సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతిబింబించే ప్రముఖ వేడుకలలో ఒకటి. బర్సూర్ ప్రాంతంలోని నాగవంశీ రాజుల కాలం నాటి గొప్ప వారసత్వ సంపద ఉన్న అనేక పురాతన ఆలయాలను సందర్శించారు. ఈ ప్రాంతం , ముఖ్యంగా మామా భాంజా ఆలయంలో ఉన్న పురాతన తెలుగు శాసనాన్ని పరిశీలించారు.ఇది ఈ ప్రాంతానికి తెలుగువారితో ఉన్న సంబంధాన్ని చాటిచెబుతోందని కమల్ చంద్ర భంజ్ దేవ్ అభిప్రాయపడ్డారు. అలాగే వరంగల్ చరిత్రకు ముడిపడి ఉన్న పెద్దమ్మ గుడిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటువంటి ప్రదేశాలు మన సంస్కృతి గొప్పతనాన్ని చాటిచెబుతాయి. భవిష్యత్ తరాలకు మన పూర్వీకుల వారసత్వాన్ని అందించాలంటే మనం వీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టార్చ్ సంస్థ కార్యదర్శి అరవింద్ ఆర్య పాల్గొన్నారు.

## నేటి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం / వేలేరు :** ప్రకృతి ఒడిలో సేదదీరినట్టుగా విరాజిల్లతోన్న శ్రీసోమలింగేశ్వరస్వామి దేవాలయం దినదినం అభివృద్ధి చెందుతూ భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా వెలుగొందుతున్న ఈశ్రీసోమలింగేశ్వరస్వామి దేవాలయంలో జరుగు బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ వ్యవస్థాపకులు రామగిరి సోమలక్ష్మి సోమలింగం ఆచార్య దంపతులు తెలిపారు.ఈసందర్భంగా సోమలింగం ఆచార్య దంపతులు దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని రాయిగూడెం గ్రామశివారులో ఆనతికాలంలోనే ప్రారంభమైన శ్రీసోమేశ్వరస్వామి దేవాలయం దినదినం అభివృద్ధి చెందుతూ భక్తుల కోర్కెలు తీర్చేకొంగు బంగారంగా విరాజిల్లుతోందని ఈశ్రీసోమేశ్వరస్వామి దేవాలయంలో నేడు రుద్రాభిషేకం,పాలాభిషేకం,రుద్రహోమం,కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది కనుక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీసోమలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను విజవంతం చేసి దేవుని ఆశీస్సులు పొందాలని కోరారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** గ్లోబల్ హోప్ చాలెంజ్ సేవలు అభినందనీయమని హనుమకొండ జిల్లా సంక్షేమ శాఖ అధికారి (డి డబ్ల్యు ఓ) జయంతి అన్నారు. గ్లోబల్ హోప్ చాలెంజ్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 20 మంది వికలాంగులు, వితంతువులు, అనాధలకు, నెలకు సరిపడా నిత్యవసర సరుకులను దేవుని సంఘం జనరల్ పాస్టర్ కిమ్ జ్యోచ్యేల్ తో కలిసి ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ.. కుటుంబ పెద్దదిక్కును కోల్పోయి జీవనం గడవనటువంటి నిరాశ్రయులకు చేయూతనందించడానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారులు ఎల్లవేళలా వారికి అండగా ఉంటారు అని ఆమె పేర్కొన్నారు. వాతావరణం సంక్షోభాలు అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి నిరంతరం సేవలు చేస్తున్న గ్లోబల్ హోప్ ఛాలెంజ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి జట్టి జయంతి, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ డి కళ్యాణి, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యం కంప్యూటర్ ఎడ్యుకేషన్ వార్షికోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** సత్యం కన్వెన్షన్ హాల్ లో జరిగిన సత్యం వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సత్యం గ్రూప్స్ అధినేత గంట రవికుమార్ హాజరై మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 2001 సంవత్సరంలో ప్రారంభించిన సత్యం కంప్యూటర్ ఎడ్యుకేషన్ 24వ ఏళ్ళ సుదీర్ఘ ప్రస్థానానికి సహకరించిన విద్యార్థులకు,ఉద్యోగులకు,తల్లిదండ్రులకు 24వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు చూపిన ఆధరణే ప్రేరణగా తెలంగాణలో పలు బ్రాంచ్ లు స్థాపించి అనతి కాలంలోనే 6రాష్ట్రాలకు విస్తరించి తమ సేవలను అందిస్తున్నామని,అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తమ బోధన విధానాన్ని మార్చుకొంటూ ఎప్పటికప్పుడు నిత్యనూతనంగా ముందుకు సాగిపోతూ పలు రంగాల్లో వివిధ హోదాలో ఎంతో మంది విద్యార్థులు స్థిరపడ్డారని అందుకు గర్వంగా ఉందని అన్నారుఐ.వారు ఇచ్చిన ప్రోత్సాహంతో గోల్డెన్ ఓక్ పాఠశాల ను ప్రారంభించి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని రవికుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ కందుకూరి విజయ్ కుమార్, కలువల శ్రీనివాస్, సెంటర్ కోఆర్డినేటర్స్ పోశాల సతీష్,ఎర్ర ప్రకాష్, సెంటర్ మేనేజర్స్ దార భాస్కర్, మామిడి రంజీత్, వడ్లకొండ రాజు నారాయణ, నేరెళ్ల క్రాంతి, తౌటం శ్రవణ్ మరియు ట్రైనర్స్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం /ఎల్కతుర్తి :** ఎల్కతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల సమావేశం బుధవారం తండ మొండయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రైతు సంఘం అనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు హాజరై మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దు చేసే అంతవరకు పోరాటం ఆగదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా రెండు లక్షలకు పైగా రుణాలు తీసుకున్న వారికి కూడా రుణమాఫీ చేసి రైతన్నలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ధరణి పోర్టల్ వలన రైతులు ఇబ్బందులు పడ్డారని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా ఇప్పటికీ ఆ సమస్యను పరిష్కరించలేదని వెంటనే అర్హులైన వారికి పాస్ పుస్తకాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతు సమస్యలపై తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని అన్నారు. అనంతరం రైతు సంఘం మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడు పొన్నగంటి అశోకరావు, ప్రధాన కార్యదర్శి గొట్టేముక్కుల మనోహరావు, కోశాధికారి కుక్కల చంద్రమౌళి, కార్యవర్గ సభ్యులుగా కర్రే రాజు, మల్లయ్య పొనుగంటి రాజిరెడ్డి తోపాటు పదిమందిని ఎన్నుకున్నారు.

## జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

**ప్రజాపక్షం/టేకుమట్ల:**ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ఎలాంటి జీతాలు లేకుండా స్వచ్ఛందంగా సేవ చేస్తున్న విలేకరులకు ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలని టిఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జయశంకర్ జిల్లా మండలం కేంద్రంలో బిఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షులు నేరేళ్ళ రామకృష్ణ గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మండలంలోని ఉన్న పత్రిక మీడియా మిత్రులందరూ మొత్తం 22 మంది ఉండగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం సర్వేనెంబర్ 11 కలికోట శివారులోని ఉన్న భూమిని 12 మంది విలేకరులకు పట్టాలు ఇవ్వడం జరిగింది.

ఈ ప్రభుత్వం కూడా మిగతా విలేకరులకు భూమి ఇచ్చి పట్టాలు ఇవ్వాలని ఆయన కోరా రు. 12 మంది విలేఖరులకు ఇచ్చిన ఆ భూమి ఎక్కడ ఉందో ఇచ్చినవారికి వారికి తీసుకున్న విలేకరులకు కూ డా తెలియదు సంబంధించిన అధికారులు వెంటనే ఆ భూమిని ఎక్కడ ఉందో చూపించే విధంగా చర్య తీసుకొని వారికి కేటాయించిన స్థలంలో ప్రజాపాలనలో ఇం దిరమ్మ ఇండ్లను విలేకరులకు ఇచ్చి వాళ్లను ఆదుకోవాల ని అన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేవేసే విషయంలో జర్నలిజం ఎంతో కృషి చేస్తారని నిజాన్ని నిర్భయంగా రాసి ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా మంచి చెడులను అందిస్తూ ప్రజలను మేల్కొల్పుతో వార్తా కథనాలను రాస్తూ ఉండేవారని వా రికి జీతభత్యాలు కూడా లేవు వాళ్ల మనోభావాలను దెబ్బతీయకుండా తన కుటుంబ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే పక్కా ఇండ్లను వాళ్లకు కట్టించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు అందజేత

**ప్రజాపక్షం/టేకుమట్ల:**టేకుమట్ల మండలంలోని వెంకట్రావుపల్లి (బి) గ్రామానికి చెందిన నేరెళ్ల ఓం నారాయణ (ఆంధ్రప్ర) రిపోర్టర్ తన చదివిన వెంకట్రావుపల్లి (బి) ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం పదో తరగతి పరీక్ష రాయనున్న విద్యార్థులకు పరీక్ష ప్యాదులు, పెన్నులు అందజేశారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాదులు అందజేసిన నేరెళ్ల ఓం నారాయణ గౌడ్ ను ఉపాధ్యాయులు అభినందించారు. నేరెళ్ల ఓం నారాయణ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పదో తరగతి పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈదూనూరి రమేష్, ఉపాధ్యాయులు ఉప్పుల రవీందర్, అనంతుల రాజు, భుజేంద్ర చారి, సుధాకర్ నాగరాజు శ్రీధర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకోదండరామాలయ నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/ఖానాపూర్:** మండలంలోని రంగాపురం గ్రామంలోని కొలువైన శ్రీ కోదండరామాలయం ఆలయ నూతన కమిటీ బుధవారం ఆల య చైర్మన్ దుగ్యాల పా పారావు, తక్కళ్ళపెల్లి బాబురావు, ఎర్రబెల్లి శ్రీనివాస్‌రావుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బలరాం, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, కొమ్మాలు సత్యనారాయణరావు, శ్రీనివాస్‌రెడ్డి, వాసుదేవ్ రాంరెడ్డి, కత్తి బిక్షపతి, క్రిష్ణారావు, పిండి కుమార్, చెట్టబోయిన సదయ్య, ప్రవీణ్, కట్ట స్వామి, వెంగల శ్రీను, రాకేష్, సోమయ్య, అయిలయ్య, నారాయణరావు, కొంరయ్య, లక్ష్మీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోఆలయఅర్చకులుకోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## విలేకరి రాంప్రసాద్‌కు పితృ వియోగం



**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం చెందిన మొదుగుల రాంప్రసాద్ (V6 హైదరాబాద్ కరస్పాం డెంట్) తండ్రి మొదుగుల సాంబశివరావు గుండె పోటు తో మరణించారు. సాంబశివరావు పార్థివ దేహాన్ని టిపీసీసీ మెంబర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ పిఏసియస్ చైర్మన్ మారం రాము, మార్కెట్ ఛైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మాజీ యంపిపి గటిక అజయ్ కుమార్, భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు సంఘని సూరయ్య, సిపిఐ కందిక చెన్నకేశవులు, భారతియ జనతా పార్టీ నేతలు అశోక్ అంబాల రాంగోపాల్, శ్రీరంగం శ్రీనివాస్, పలు రాజకీయ పక్షాల నెతాలు జర్నలిస్టు లు తదితరులు సందర్శించి మొదుగుల రాంప్రసాద్ ను ఓదార్చారు.

## పిన్నవారి వీధిలో అన్న ప్రసాద వితరణ

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్‌లోని పిన్నవారి వీధిలో ఇటీవల మృతిచెందిన చిన్ననాటి మిత్రుడు, ప్రముఖ వ్యాపారవేత్త కీ.శే. కేవన్ మూర్తి జ్ఞాపకార్థం వారి మిత్రులు, స్థానికులు సంయుక్తంగా పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట సంపత్‌కుమార్ హాజరై కేవన్ మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తోట సంపత్‌కుమార్ మాట్లాడుతూ.. కేవన్ మూర్తి గుణ గణాలను, దయా గుణాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు, వ్యాపారవేత్తలు తోట శివకుమార్, మామిడాల సుధాకర్, వల్లాల నాగేశ్వర్‌రావు, శ్రవణ్, తోట నర్సయ్యలింగం, చౌదలాల్, తిరుమల రమేశ్, విష్ణుబహతి, డాక్టర్ పోలా నటరాజ్, దండు దయాసాగర్, కూసం రమేశ్, గోలింగరావు తదితరులు అన్న వితరణ చేశారు.

## ఉపాధి కూలీలపై నిర్లక్ష్యం చేయవొద్దు

ఎంపిడిఒ బాబు



**ప్రజాపక్షం/ కమలాపూర్:**ఉపాధీ హామీ పనిలో భాగంగా కూలీలకు పని కల్పించడంతో పాటు అన్ని వసతులు సమకూర్చాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు సంబంధించిన వారిని హెచ్చరించారు. మండలంలోని అంబాల గ్రామపంచాయతీలో నడుస్తున్నటువంటి ఉపాధీ హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు క్రింది సూచనలు చేశారు. ప్రతి గ్రామంలో కనీసం 80 మంది కూలీలకు ఉపాధీ హామీ పనులు కల్పించాలని, వేసవి కాలం దృష్ట్యా ప్రతి పని ప్రదేశంలో మంచినీటి సౌకర్యం, నీడ సౌకర్యం కల్పించాలని, ఏఎన్ఎం, ఆశా వర్కర్ల వద్ద నుండి ఓఆర్ఎస్ ప్యాకెట్లు తీసుకోని ఫస్ట్ ఎయిడ్ కిట్ కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉపాధీ హామీ సిబ్బంది తప్పనిసరిగా పని ప్రదేశంలో రూ. 300 కూలి పడే విధంగా మార్కౌట్ ఇచ్చి ఉపాధీ హామీ కూలీలతో కనీసం 6 గంటల నుండి ఏడు గంటల వరకు పని చేయించి కొలతల ప్రకారం చెల్లింపులు చేయాలని తెలిపారు. ఈ సందర్శనలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఏపివో రమేష్ తో పాటు ఉపాధీ హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# బకాయి పడిన పంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే ఇవ్వాలి

**ప్రజాపక్షం/గజ్వేల్:** బకాయిపడిన పంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం గద్వాల్ ఆర్డీవో కార్యాలయం ముందు కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఈఓ, డీఎల్పీఓలకు వినతి పత్రం అందజేశారు. అనంతరం సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ, డివిజన్ పరిధిలోని గజ్వేల్, ములుగు, వర్గల్, మర్కుక్, జగదేవ్ పూర్, కుకునూరు పల్లి, కొండపాక, రాయపోల్ మండలాల పరిధిలో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు మూడు నుండి ఐదు నెలల వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారి ఖర్చులతో పాటు నెలసరి అవసరాలతో కార్మికుల కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నట్లు అన్నారు. ప్రస్తుతం రూ 9500 వేతనంతో ఏ మాత్రం సరిపోవడం లేదని, పూట గడవడం కష్టంగా మారిందని విమర్శించారు. ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని జీతాలు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతినెల పంచాయతీలో ఇవ్వాల్సిన సబ్బులు, నూనెలు, డ్రెస్సులు ఇవ్వడంలేదని, ప్రభుత్వ యంత్రాంగం జీతాలు వస్తాయని చెబుతూ కాలయాపన చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే వెంటనే జీతాల సమస్యలు పరిష్కరించాలని, లేనిచో విధులు బహిష్కరించి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఆర్డీవో ఏవో మాట్లాడుతూ రెండు మూడు రోజులలో వేతనాల సమస్య పరిష్కారం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు దశరథ్, బెజగామ స్వామి, మహాలక్ష్మి, నగేష్, బాలమణి, నర్సింలు, బాబురావు, కనకయ్య, బాబు, ఎల్లయ్య, లక్ష్మి, మల్లేష్ పాల్గొన్నారు.



## రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన గోశిక వెంకటేష్ ఉన్నత చదువులకు హర్యానా, హిసార్ గురు జంబేశ్వర్ విశ్వవిద్యాలయం నుండి బీటెక్ ప్రింటింగ్ ప్యాకేజ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. భారత రాష్ట్రపతి హర్యానా గవర్నర్ చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకున్నారు.

ఈ సందర్భంగా గోషిక వెంకటేష్ మాట్లాడుతూ, హైదరాబాదులోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలో ఉద్యోగం చేస్తున్నానని తన కృషికి కీ॥ శే॥ నా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ప్రోత్సహంతో రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకం తీసుకోవడం జరిగిందన్నారు. ఇక్కడికి చేరుకోవడానికి నేను చాలా కష్టపడ్డాను. నేను మొదట డిప్లొమా, జిజెయు నుండి బి.టెక్, ఎం.టెక్ చేసాను. దీని తరువాత నేను ఒక ప్రైవేట్ ఉద్యోగం చేసాను. కొన్ని సంవత్సరాల తరువాత నాకు ప్రభుత్వ సంస్థలో ఉద్యోగం వచ్చింది. ఈ రోజు నా డిగ్రీ పూర్తిచేసుకుని పతకాన్ని స్వీకరించడానికి జిజెయు హిసార్ హర్యానాకు పిలువబడిందన్నారు. ఇది నాకు చాలా గర్వంగా అనిపిస్తుందన్నారు.

## నస్కల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల విహార యాత్ర

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ ఎంపిపిఎస్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు బుధవారం విహారయాత్రకు వెళ్ళమని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సాగరిక అన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులకు విహారయాత్రలో దోమకొండ కోట లో గల వివిధ పుణ్య క్షేత్రాలకు పాఠశాల విద్యార్థులకు చూపించామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమ, ఎల్లం, మన్మధ, రాజశేఖర్, జకీయా, రాజయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలని పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని దర్దేపల్లి, సిరిసన్నగూడెం, వల్మిడి, కుర్మగూడెం, మల్లంపల్లి గ్రామక్రాస్ రోడ్, కంబాలకుంట తండాలను సీఐ సందర్శించి సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆస్తి నేరాలను నివారించడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో సీసీ టీవీ నిఘా కెమెరాలను ఏర్పాటుచేయడానికి ప్రజలు ముందుకు రావాలన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం



**ప్రజాపక్షం/గజ్వేల్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ లో నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి హవా కొనసాగుతుండగా, 56 నియోజకవర్గాల్లో పార్టీ చక్కటి ఫలితాలు సాధించినట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా కార్యకర్తల కృషి ఫలితంగా శాసనమండలి ఎన్నికల్లో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ స్థానాలు దక్కించుకున్నట్లు తెలిపారు. ప్రధాని మోడీ చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలతో మూడోసారి కేంద్రంలో అధికారం చేపట్టగా, రాష్ట్రంలో 8 పార్లమెంటు, 8 అసెంబ్లీ స్థానాలు కైవసం చేసుకుని దీటుగా జవాబు చెబుతున్నట్లు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ పై తీవ్ర వ్యతిరేకత ఏర్పడగా, కాంగ్రెస్ పార్టీకి బిజెపి ప్రత్యామ్నాయంగా ప్రజలు భావిస్తున్నట్లు తెలిపారు. కెసిఆర్ సారథ్యంలోని బిఆర్ఎస్ పార్టీ ప్రజా విశ్వాసం కోల్పోగా, నేతల అవినీతి, అక్రమాలే ఆ పార్టీకి శాపంగా మారాయని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు సాధించడంతోపాటు గజ్వేల్ మున్సిపల్ ను కైవసం చేసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జస్వంత్ రెడ్డి, నలగామ శ్రీనివాస్, మనోహర్ యాదవ్, నాగు ముదిరాజ్, సందీప్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన హరితసేన జిల్లా అధ్యక్షులు రాజేశ్వరరావు



**ప్రజాపక్షం/గజ్వేల్:** గ్రీన్ ఇండియా చాలెంజ్ లో భాగంగా బుధవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో హరితసేన జిల్లా అధ్యక్షులు రాజేశ్వరరావు మొక్కలు నాటారు. మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ ఇచ్చిన స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ తమ పెళ్లి రోజు సందర్భంగా మొక్కలు నాటినట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతో పాటు పరిరక్షించే బాధ్యత చేపట్టాలని కోరారు. రోజురోజుకు తగ్గిపోతున్న అడవులు, పెరిగిపోతున్న కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడంతోపాటు పాఠశాల స్థాయి నుండి విద్యార్థులను చైతన్యం చేయాలని వివరించారు.

## కూడవెల్లి వాగులోకి.. మల్లన్నసాగర్ నీటిని విడుదల చేయండి



**ప్రజాపక్షం/గజ్వేల్:** మల్లన్నసాగర్ నీటిని కూడవెల్లి వాగులోకి విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గజ్వేల్ మండలంతో పాటు దుబ్బాక, సిరిసిల్ల నియోజకవర్గంలోని పలు గ్రామాల రైతులకు వరప్రధాయని అయిన కూడవెల్లి వాగులోకి నీటిని విడుదల చేసే ప్రక్రియను మంత్రులు, అధికార యంత్రాంగం వెంటనే ప్రారంభించాలని స్పష్టం చేశారు. కూడవెల్లి వాగు పరివాహక ప్రాంతం పొడవునా వేలాది ఎకరాల్లో వరి నాట్లు వేయగా, పంట పొట్టకొస్తున్న దశలో నీటి వినియోగం ఎక్కువగా ఉంటుందని, నీళ్లకోసం రైతులు ఆశగా ఎదిరి చూస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. గత మూడు, నాలుగు ఏండ్లుగా రైతులు కోరిన వెంటనే కొడకండ్ల వద్ద కాలువ తవ్వి కూడవెల్లి వాగులోకి నీటిని విడుదల చేయగా, ప్రస్తుతం వాగులో నీళ్లు లేక ఎండిపోవడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని అన్నారు. రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే అనుమతి ఇచ్చి వాగులోకి నీళ్లు విడుదల చేయాలని కోరారు. నీటి విడుదలతో పరివాహక ప్రాంత రైతులకే కాకుండా గ్రామాల్లో భూగర్భ జలాలు కూడా రీఛార్జ్ అయ్యే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నీటిని విడుదల చేయని పక్షంలో రైతంగం పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## నాచారం పాఠశాలకు వాటర్ ఫిల్టర్ అందజేత

**ప్రజాపక్షం/గజ్వేల్:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులు నాచారం ప్రభుత్వ పాఠశాలకు బుధవారం మినీ వాటర్ ఫిల్టర్ అందజేశారు. అలాగే 142 మంది విద్యార్థులకు డ్రెస్సులు, స్పోర్ట్స్ యూనిఫామ్, స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమారు రూ 83 వేల విలువ చేసే సామాగ్రిని రోటరీ క్లబ్ అందించడం పట్ల నిర్వాహకులకు స్థానిక తాజా మాజీ ఎంపీటీసీ వెంకటేష్ గౌడ్ పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## లక్కినేని శాంతమ్మకు నివాళి అర్పించిన జర్నలిస్టులు

**ప్రజాపక్షం/కూసుమంచి:** గతంలో కూసుమంచి మండలంలో తహసీల్దార్ గా పని చేసిన లక్కినేని కిషోర్ కుమార్ (ప్రస్తుతం అదనపు కలెక్టర్) వారి అమ్మ లక్కినేని శాంతమ్మ ఇటీవలే స్వర్గస్థులైయ్యారు. వారి అమ్మ దశదిన కార్యక్రమం బుధవారం కల్లూరు మండలంలో జరిగింది. కూసుమంచి మండలం జర్నలిస్టులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లూరుకు వెళ్ళి లక్కినేని కిషోర్ కుమార్ నివాసంలో జరిగిన దశదిన కార్యక్రమంకు హాజరై శాంతమ్మకు నివాళులు అర్పించారు. లక్కినేని కిషోర్ కుమార్, వారి సోదరులను పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శాంతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకన్ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల పవన్ రెడ్డి, కూసుమంచి జర్నలిస్టులు పెంద్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, మాతంగి భార్గవ్, వడ్డెబోయిన వెంకయ్య, మెడవరపు రాంబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షల సామాగ్రి పంపిణీ

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ పట్టణంలోని జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో చదివిన 64 మంది పదో తరగతి విద్యార్థులకు మంగళవారం, నర్సాపూర్ వ్యవసాయ శాఖ మండల అధికారి దీపిక సాకారంతో విద్యార్థులకు పరీక్షలు రాసేందుకు కావలసిన పరీక్షల సామాగ్రి ఎగ్జామ్ ప్యాడ్, పెన్స్, పెన్సిల్స్, ఎరేసర్, షార్ప, స్కేల్, హాల్ టికెట్ కవర్ ను ఆమె తల్లి మిట్టపల్లి లక్ష్మి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సామ్యా నాయక్, విద్యార్థులు ఉన్నారు.

## వీఆర్ఏల ముందస్తు అరెస్ట్

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం వీఆర్ఏ వారసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వీఆర్ఏ వారసుల సమస్యలను పరిష్కరించాలని హైదరాబాద్ గాంధీభవన్ కి వెళ్తున్న తరుణంలో పోలీసులు గృహనిర్బంధం చేసి అరెస్ట్ చేయడం దారుణం అని అన్నారు. ఈ అక్రమ అరెస్టులకు నిరసన తెలిపారు. మా సమస్య పరిష్కరించేంతవరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు నవీన్, తాడెం తిరుపతి, భాస్కర్, అనిల్, అజీజ్ మియా, ఉన్నారు.

## కొడపాక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల పరిధిలోని కొడపాక ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. డిఈఓ గా గౌతమి, ఎంఈఓ గా సిద్దు, హెచ్ఎం గా సాయి ప్రసన్న, ఉపాధ్యాయులుగా జగదీష్, భాను, మానస, షాహిస్తా, ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శాంత కుమారి, ఉపాధ్యాయులు ఎం.వెంకటేశం, సిద్ధి రాములు, సురేష్, బాల మల్లేశం, డి.వెంకటేశం, మదన్మోహన్ లు అభినందించి, బహుమతులు అందజేశారు.

## గ్రూప్-2లో 18వ ర్యాంకు సాధించిన అర్జున్ రెడ్డి

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల కేంద్రమైన పాపన్నపేటకు చెందిన అర్జున్ రెడ్డి గ్రూప్2 పరీక్షలో స్టేట్ 18వ ర్యాంకు సాధించి తన సత్తా చాటాడు. హవేలిఘనపూర్ మండల రెవిన్యు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న అర్జున్ రెడ్డి గ్రూప్2 లో 413.890 మార్కులు సాధించాడు. ఇతని తండ్రి నరేందర్ రెడ్డి మెదక్ లైబ్రేరియన్ గా, తమ్ముడు అరుణ్ రెడ్డి ఆర్ అండ్ బీలో ఏఇగా, బాబాయి శ్రీనివాస్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్గా పనిచేసున్నారు. కుటుంబంలోని వ్యక్తులందరు ప్రభుత్వ ఉద్యోగులు కావడం విశేషం. గ్రూప్1 సాధించాలన్నది తన లక్ష్యమని తెలిపాడు.

## పాముకాటుతో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/పాపన్నపేట:** పాముకాటుతో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని లక్ష్మీ నగర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు లక్ష్మీనగర్ గ్రామానికి చెందిన వంగపాటి నాగరాజు (53) కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అప్పుడప్పుడు ఎక్కడైనా పాములు వస్తే వాటిని పట్టేవాడు. మంగళవారం సాయంత్రం కొత్తపల్లి గ్రామంలోని అనంత పద్మనాభ స్వామి ఫంక్షన్ హాల్ లో పాము వచ్చింది. ఆ పామును పట్టేందుకు అక్కడికి వెళ్లి పట్టే క్రమంలో చేతికి పాము కరిచింది. అక్కడే ఉన్నవారు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడినుండి మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి సమయంలో మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## లారీ బీభత్సం: ఇల్లు నేలమట్టం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ఎస్సీ కాలనీలోని జాతీయ రహదారిపై బుధవారం లారీ అదుపుతప్పి భీభత్సం సృష్టించింది. కాళేశ్వరం నుండి సిరొంచా వైపు వెళ్తున్న లారీ అదుపుతప్పి ఒక్కసారిగా ఎస్సీ కాలనీలోని లేతకరి చుక్కమ్మ ఇంటి మీదకు దూసుకుపోవడంతో ఇల్లు పూర్తిగా నేలమట్టమైంది. లారీ డ్రైవర్ మద్యం మత్తులో లారీని నడపడంతో ఈ ఘటన జరిగినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల ఫిర్యాదుతో పోలీసులు లారీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

## ఇండియా ఇంటర్నెట్ షిప్ కోసం దరఖాస్తులు చేసుకోవాలి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇంటర్న్ షిప్ కొరకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్దార్థ తెలిపారు. దరఖాస్తు చేయుటకు ఈ నెల 31వ తేది వరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా 745 జిల్లాలు మరియు 25 సెక్టార్లలో 1.25 లక్షల కంటే ఎక్కువ ఇంటర్న్ షిప్స్ కు అవకాశం కల్పించబడుతుందని ఆయన తెలిపారు. యువత సొంత రాష్ట్రంలో కానీ లేదా ఇతర రాష్ట్రంలోనైనా 5 ఇంటర్న్ షిప్ లకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. దరఖాస్తు చేసేందుకు 1800116 090 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయాలని, నమోదుకు pminternship.mca.gov.in ఆన్లైన్ లో దరఖాస్తులు చేయాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మన జిల్లాకు 23 ఇంటర్న్ షిప్స్ కేటాయించినట్లు తెలిపారు. అభ్యర్థులు 2124 మధ్య వయస్సు కలిగి ఉండాలని, 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారికి 13, డిప్లొమో చేసిన వారికి 2, ఐటీఐ చేసిన 8 మందికి అవకాశం ఉందని అన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు 5 వేల రూపాయలు ఉపకార వేతనం అందచేయబడుతుందని ఆయన పేర్కొన్నారు.

# గ్రూప్ - 2 స్టేట్ రెండో ర్యాంకర్ సుస్మిత

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల పరిధిలోని అబ్లాపూర్ గ్రామానికి చెందిన బాయికాడి సుస్మిత గ్రూప్ 2 మహిళా విభాగంలో రాష్ట్ర స్థాయి రెండో ర్యాంకు సాధించింది. మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో ఆమె 406.5 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు పొందింది. సోమవారం ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాల్లో సైతం 401 మార్కులు సాధించింది. ప్రస్తుతం ఆమె కొల్చారం గురుకుల పాఠశాలలో వీజిటి (గణితం) గా పని చేస్తుంది. గ్రూప్ 2 లో డిప్యుటీ తహశీల్దార్ పోస్ట్ వచ్చే అవకాశం ఉంది. అయితే గ్రూప్ 1లో ఎంపిడిఓ పోస్టు వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆమె చెప్పింది. అయితే గ్రూప్ 2 కే ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఆమె భర్త శ్రీనివాస్ ప్రస్తుతం పావన్నపేట మండలం జయపురం ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటిగా పని చేస్తున్నారు. సుస్మిత మెదక్ పట్టణంలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్



లో విద్యాభ్యాసం చేశారు. ఆమెకు ఇద్దరు చిన్న బాబులు ఉన్నప్పటికీ, ఒక వైపు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తు, మరో వైపు కుటుంబ పోషణ చూసుకుంటు, పోటీ పరీక్షల్లో ర్యాంకు సాదించారు. తన విజయం వెనుక భర్త శ్రీ నివాస్ సహాయ సహకారాలు ఉన్నాయని తెలిపారు.

## పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన గోపగాని వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా, ఇట్టి విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నేతలు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్ ఆసుపత్రి, సెక్రటేరియట్ అధికారులతో మాట్లాడారు. గంటల వ్యవధిలోనే ప్రభుత్వం నుండి రూ.1,30,000/ ల విలువైన చెక్కును మంజూరు చేపించి, బాధిత కుటుంబ సభ్యులకు ఈరోజు బుధవారం సాయంత్రం సెక్రటేరియట్ లో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద, నిరుపేద కుటుంబాలకు నాణ్యమైన వైద్య సాయం అందించేందుకు ఎల్వోసీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ వర్గీయుల మధ్య ఘర్షణ



**ప్రజాపక్షం/శివ్వంపేట:** మండలంలోని లచ్చిరెడ్డిగూడెం గ్రామంలో సీసీ రోడ్డు పనుల ప్రారంభంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ జరిగింది. వివరాలలోకి వెళితే లచ్చిరెడ్డిగూడెం గ్రామానికి రూ. 17లక్షల నిధులు సీసీరోడ్డుకు మంజూరు కాగా కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ సుహాసినిరెడ్డిలు ప్రారంభించేందుకు రావడంతో ఎమ్మెల్యే లేకుండా ప్రొటోకాల్ ఉల్లంఘించి ఎలా ప్రారంభిస్తారని బీఆర్ఎస్ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఇరుపార్టీల నాయకులు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు జై రేవంత్రెడ్డి, జై కేసీఆర్ అంటూ పలు నినాదాలు చేశారు. ఉద్రిక్తల మధ్య కాంగ్రెస్ నాయకులు సీసీ రోడ్డు పనులు ప్రారంభించి వెళ్లిపోయారు. ప్రొటోకాల్ పేరిట అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకునేది లేదని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు.

## శిక్షణ పొందిన మహిళా డ్రైవర్లకు లైసెన్స్ ఇప్పించాలి




**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ పొందిన 33 మంది మహిళా డ్రైవర్లకు వెంటనే ఆర్టీఏ ద్వారా డ్రైవింగ్లైసున్సులు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గ్రామీణ అభివృద్ధి సంస్థ అదికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపులో జిల్లా గ్రామీణ అభివృద్ధిసంస్థ కార్యక్రమాలపై శిక్షణ జరిపారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఇటీవల గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ పొందిన మహిళ డైవర్లకు ఆర్టీఏ ద్వారా లైసెన్స్లు ఇప్పించడంతో పాటు ఎస్సీ ,ఎస్టీ, కార్పోరేషన్ల ద్వారా రాయతీ ఋణాలతో కార్లు కొనుగోలు చేసేలా చూడాలని కొనుగోలు చేసిన కార్లను కార్పోరేట్ కంపెనీలలో అద్దె ప్రాతిపాదికన ఏర్పాటు చేసి మహిళా డ్రైవర్లకు స్థిర ఆదాయం ప్రతి నెల వచ్చేలా ఏర్పాటు చేయాలని దికారులకు ఆదేశించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం సిమెంట్ ఇటుకల తయారీ నిర్మించడానికి శిక్షణ పొందిన 115 మంది మహిళలతో 50 మందికి మౌళిక వసతుల కల్పన కోసం సిమెంట్ ఇటుకల తయారీ మిషన్లు ఇతర సామాగ్రిని సమకూర్చుకొని ఇటుకల తయారీ యూనిట్లు ఏర్పాటు చేసి గృహ నిర్మాణ శాఖ పిడితో అనుష అనుసందానం చేయాలని అధికారులకు సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో చేపడుతున్న ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ పెట్రోల్ బంకులు మార్చి 31 లోగా ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా మహిళా సమాఖ్య కమర్షియల్ కాంప్లెక్స్ లో షాపుల అలాట్మెంట్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ అదనపు పిడీలు జంగారెడ్డి, మెప్మా పిడి బాలరాజ్, ఎస్సీ ఎస్టీ బీసి మైనారిటీ కార్పోరేషన్ల అధికారులు పిడి హౌసింగ్ రవాణా శాఖ అధికారులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రేగోడు మీదుగా గిరి రథ యాత్ర



**ప్రజాపక్షం/రేగోడ్:** బర్దిపూర్ మహరాజు 46వ వార్షిక అమర తిథి సందర్భంగా కొనసాగుతున్న పాదయాత్ర పల్లకి సేవ బుధవారం మండలంలోని టి లింగంపల్లి గ్రామం నుంచి బయలుదేరింది మంగళవారం నారాయణఖేడ్ నుండి రేగోడు మండలంలోని పోచారం మీదుగా టి లింగంపల్లి చేరుకుంది రాత్రి భజనలు కిర్తనలు నిర్వహించారు బుధవారం తెల్లవారు జామున రథ యాత్ర ప్రారంభమైంది పల్లికి సేవకు భక్తులు భారీగా దర్శనం చేసుకున్నారు పాదయాత్ర పల్లికి సేవలో మాజీ ఎంపిపి దిగంబర రావు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మచ్చేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా హోలీ పండుగను జరుపుకోవాలి

**ప్రజాపక్షం/రేగోడ్:** హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై పోచయ్య బుధవారం తెలిపారు హోలీ పండగ సందర్భంగా ఇతరులకు ఇబ్బంది కలిగించొద్దని మద్యం సేవించి గొడవలు పడొద్దు అని మద్యం సేవించి ఇతరులకు ఇబ్బంది పడొతే వారి పై కఠన చర్య తీసుకుంటామని ఎస్సై పొచయ్య తెలిపారు.

## క్షతగాత్రుడుని పరామర్శించిన కుంజా సూర్య

**ప్రజాపక్షం/మంగపేట:** రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచనల మేరకు మంగళవారం రోజున రోడ్డు ప్రమాదం లో గాయపడిన జిల్లా ప్రచార కార్యదర్శి రమణక్కపేట సింగల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ ను బుధవారం వరంగల్ లోని ప్రవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతుండగా అయనను పరామర్శించి తొందరగా కోలుకోవాలని ఓదార్చిన మంత్రి సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య అనంతరం సర్జన్ డాక్టర్ తో మాట్లాడి సకాలంలో సరైన చికిత్స అందించాలి అని తగు సూచనలు చేశారు. వీరి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సాంబశివారావు, సింగల్ విండో డైరెక్టర్ గంట సునీత రామారావు, మాజీ సర్పంచ్ లు కోరం అబ్బయ్య, సున్నం ఆనందం, ఎండీ సలీం ఖాన్, వేణు, రాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్ గౌడ్

**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ (టి) గ్రామానికి చెందిన పెసరు రాజేష్ గౌడ్ కుమార్తె కీర్తన శారీ ఫంక్షన్ కి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, నాయకులతో హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, కత్తి సంపత్ గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గుని గంటి మహేందర్ గౌడ్, సీనియర్ నాయకులు తోట గట్టయ్య, కొయ్యల చిరంజీవి,వంగ నరేష్ యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పెరుమండ్ల క్రాంతి గౌడ్, మండల కోశాధికారి శ్యాస్ల కిరణ్, గొల్లపల్లి సంతోష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రమాకాంత్ గౌడ్, అనిల్, వద్నాల మహేందర్, రాజు చారి, మల్లికార్జున చారి తదితరులు పాల్గొన్నారు.

## బీరప్పకు ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్న జంగిటి విద్యానాథ్

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యానాథ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బీరప్ప కామరాతి దేవుళ్లను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రజలను చల్లగా చూడాలని ఆ దేవుళ్లకు ప్రత్యేక మొక్కులను చెల్లించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం తమ్మడపల్లి గ్రామశాఖ అధ్యక్షులు మేకల మల్లేశం, సిద్ధ లగుట్ట చైర్మన్ ఆవుదాల మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కవిత రాజు,మార్కెట్ మాజీ చైర్మన్ మానపేట రవీందర్‌రెడ్డి, జిల్లెల సిద్దారెడ్డి, ఇద్దల రమేష్, గుర్రపు బాలరాజు, రమేష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి ఆహ్వానపత్రిక

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కడవెండి గ్రామంలో ఈనెల 14న జరుగనున్న శ్రీవానకొండ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణానికి ఆహ్వానిస్తూ ఆలయ కమిటీ సభ్యులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఇంచార్జి ఝాన్సిరెడ్డిలను వారి నిలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానపత్రికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడవెండి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆలయ కమిటీ చైర్మన్ చెన్నూరు రాంబాబు, పూజారి సంపత్, నాయకులు రమేష్, మల్లయ్య, యాదయ్య, వెంకన్న, ఎల్లయ్య, యాదగిరి, కిష్టయ్య, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి పెళ్లిరోజు వేడుకలు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:**మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సింగరాజుపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఉష పెళ్లిరోజు సందర్భంగా మాజీ మంత్రి దయాకర్‌రావుని నాయకులు శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి, మండల అధ్యక్షులు దయాకర్‌గౌడ్, నాయకులు రవి, మల్లేశం, రాంసింగ్, సోమయ్య, నవీన్, నరసింహులు, జోగేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రత పెరిగింది.. వడదెబ్బకు కూలీలు విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ దివాకర్ టి.ఎస్



**ప్రజాపక్షం/ములుగుప్రతినిధి:** ప్రస్తుత వేసవి కాలంలో పలు రకాల కూలీ పనులకు వెళ్తున్న కూలీలకు, ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు వడ దెబ్బ పై అవగాహన సదస్సులను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. జిల్లాలో అన్ని చోట్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి జిల్లా వైద్య, విద్య, వ్యవసాయ శాఖ, మండల ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించారు. మండలాలలో వివిధ శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, వడదెబ్బకు గురైన వ్యక్తులకు సకాలంలో వైద్య సేవలు అందించడానికి వైద్యులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. డ్వాక్రా గ్రూపు మహిళలచే వృద్ధులకు అవగాహన కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. వృద్ధులు ఆరుబయట తిరగకుండా సూచనలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డీఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, జిల్లా పంచాయితీ అధికారి దేవ్ రాజ్, డి ఈ ఓ పాణిని, డిస్ట్రిక్ట్ ఇరిగేషన్ ఆఫీసర్ అప్పలనాయుడు, ఎలక్ట్రిసిటీ డిఈ నాగేశ్వర రావు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేట పోలీస్ స్టేషన్ సందర్శన

### ఎస్పి పరితోష్ ఫంకజ్



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం బుధవారం రోజు 12వ మార్చి ,2025 నాడు జోగిపేట పోలీసు స్టేషన్‌ను నూతన జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్, సందర్శించారు. పోలీసు స్టేషన్ సర్కిల్ కార్యాలయ ఆవరణ సిబ్బంది బ్యారెక్ పరిశుభ్రతను తనిఖీ చేస్తూ మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహించగలమని , అందుకు ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలన్నారు. స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా ఉండాలని సూచించారు. యువ కేసులు పరిమిత లిమిట్‌లో ఉండేలా చూడాలన్నారు. తరుచూ వాహనాల తనిఖీ నాకాబందివంటి స్పెషల్ డ్రైవ్స్ చేపట్టి అనుమానిత వ్యక్తులను వాహనాలను అదుపులోకి తీసుకోవాలని సూచించారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడి ,కేడి, సస్పెక్ట్‌లను తరుచు చెక్ చేస్తూ ఆన్లైన్ రికార్డులలో అప్డేట్ చేయాలన్నారు. సైబర్ నేరాలు ,రోడ్డు ప్రమాదాల గురించి జిల్లా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని యస్ హెచ్ ఓకు పలు సూచనలు చేశారు. ఈ విజిటింగ్ నందు ఎస్పీ వెంబడి ఎస్పీ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, జోగిపేట యస్ హెచ్ ఓ పాండు సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల హక్కులను కాలరస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**ప్రజాపక్షం/టేకుమట్ల:** బిఆర్ఎస్ మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం సరికాదని మాజీ సర్పంచ్ ఊర్దమారి మహేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు గ్రామల అభివృద్ధికై, గ్రామంలోని ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి, సౌకర్యాలు కల్పించడానికి, అంతర్గత సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీ, పల్లె ప్రకృతి వనాల నిర్మాణం, స్మశాన వాటికల నిర్మాణం, ప్రజల నీటి సౌకర్యంకై పైపుల లీకేజీ నిర్వహణ కోసం, కాలిపోయిన మోటార్ల కోసం, నూతన గ్రామ పంచాయితీ భావన నిర్మాణం కోసం, చెత్త సేకరణకై ట్రాక్టర్లకు డీజిల్ కొనుగోలు కోసం, అంతేకాకుండా వివిధ రూపాల్లో డబ్బులు వెచ్చించి, అప్పుల బాధలో పడిపోయిన సర్పంచులను బైండోవర్ పేరుతో ముందస్తు అరెస్టుల పేరుతో నిర్బంధించి రాజ్యాంగం కల్పించిన హక్కులను పోలీసులు కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తున్నది అని అన్నారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతున్న దశలో పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచులు అసెంబ్లీ ముట్టడి కి పిలుపునిచ్చిన నేపథ్యంలో టేపథ్యంలో మండలంలోని సర్పంచులను స్థానిక పోలీస్ స్టేషన్లో బైండోవర్ చేయడం జరిగిందని మాజీ సర్పంచ్ల పై రాష్ట్ర ప్రభుత్వం, రేవంత్ రెడ్డి, వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాజీ సర్పంచుల న్యాయమైన డిమాండ్లను, బకాయి పడ్డ బిల్లులను చెల్లించడంలో పూర్తి అలసత్వం చూపిస్తున్నది అని అన్నారు. బైండోవర్ చేసిన వారిలో ఏంపెడు మాజీ సర్పంచ్ కోలిపాక రాజయ్య, దుబ్యాల మాజీ సర్పంచ్ బిలకంటి ఉమేందర్ రావు తదితరులు ఉన్నారు.

## ఎస్‌సి వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగాల నియామాకం నిలిపి వేయాలి

**ప్రజాపక్షం/హుస్నాబాద్:** 12 . ఎస్సీవర్గీకరణ జరిగే వరకు రాష్ట్రంలో ఏలాంటి ఉద్యోగాల నియామాకం చేపట్టరాదని డిమాండ్ చేస్తున్న దీక్షపట్టాలని ఎమ్మార్పీస్ వ్యవస్థపకఅధ్యక్షుడు మంద క్రిష్ణ మాదిగా ఇచ్చిన పిలుపు మేరకు బుధవారంహుస్నాబాద్ మున్సిపల్ కార్యలయం ముందు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పిస్ నాయకులు మాజీ కౌన్సిలరు, గాదెపాక రవిందర్ మాట్లాడుతూ ఎస్సీవర్గీకరణ చట్టం వచ్చేవరకు ప్రభుత్వం ఎలాంటి నియామాకాలను చేపట్టరాదని అయన డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పును గౌరవించి వర్గీకరణ అంగీకరించి ముఖ్య మంత్రి పలు నియామక ఫలితాలను ప్రకటించారని అరోపించారు. కావున వర్గీకరణ పూర్తిగా అమలు అయిన తరువాత నియామాకాలను య చేపట్టాలని కొరారు. ఇలాంటి నియామాలక వల్ల నిరుపేదలైన దళిత బిడ్డలు అన్యాయాలను బలై పోతారని అవేదన వ్యక్తం చేశారు. కావున ముఖ్య మంత్రి పునరాలోచన చేసి ఫలితాలను నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు ఎలగందుల లక్ష్మి నారయణ, కొలుగూరి అశోక్, బొయిని రాజశేఖర్; కొమ్ము వెంకటేష్; సురేష్, విశ్వనాథం, బత్తుల రవిందర్, సంతోష్; చేతన్, తదితరులు పాల్గోన్నారు.

## నరసింహుడికి సింహ వాహన సేవ

**ప్రజాపక్షం/రేగొండ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానము, నందు బ్రహ్మోత్సవముల సందర్భంగా బుధవారం స్వామివారిని సింహవాహన పై దేవాలయ మాఢ వీధుల గుండా ఊరేగింపు చేయడం జరిగినది. అదే విధంగా రాత్రి గరుడోత్సవం, సదస్యము జరిగినట్లు ఆలయ చైర్మన్ ముల్కనూరి భిక్షపతి, ఈఓ మహేష్ లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ధర్మ కర్తలు, ఆలయ సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి, అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు.

## తాగునీటి, విద్యుత్ సమస్య పరిష్కరించండి

**ప్రజాపక్షం/వాజేడు:** వాజేడు మండలం కేంద్ర సమీపంలో గల మండపాక ప్రభుత్వ భూమిలో నివాసం ఉంటున్న గుడిసె వాసులకి త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ కి బుధవారం వినతి పత్రం అందజేశారు. గత సంవత్సరం న్నరకాలం నుంచి గుడిసె వాసులు త్రాగునీరు, కరెంటు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు, చెలిమ నీరే ఆధారంగా వాళ్ళు బ్రతుకుతున్నారని, వేసవి కాలం రావటంతో ఎండలు ఎక్కువై చెలిమ నీరు కూడా దొరకక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే త్రాగు నీరు, విద్యుత్ సమస్య లు పరిష్కారించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జజ్జరీ దామోదర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు కుర్సం ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యురాలు శాంత కుమారి , పూనెం కృష్ణబాబు పాల్గొన్నారు.

## వడదెబ్బపై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/వాజేడు:** ప్రజలు ఎండాకాలంలో వడదెబ్బ పై జాగ్రత్తలు తీసుకోవాలని ములుగు జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు అన్నారు. ములుగు జిల్లా వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బుధవారం తనిఖీ చేసి హాజర్ పట్టికను పరిశీలించారు. వైద్యశాలలో సిబ్బంది ఇచ్చే సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే వైద్యశాలలో కాన్పులు ఎక్కువ కావాలని, క్షయ వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి నెలసరి మందులు అందజేయాలని అన్నారు. ఎండాకాలంలో వడ దెబ్బతో గురికాకుండా ముందు గా జాగ్రత్తలు తీసుకోవాలని ఆశ కార్యకర్తల దగ్గర ఓఆర్ఎస్ ప్యాకెట్ అందుబాటులో ఉంచుకోవాలని, వలస కూలీలు వద్దకు వెళ్లి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకోగలరని వైద్యాధికారికి తెలియపరచాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్హెచ్ఓ కోరం క్రాంతి కుమార్, వాజేడు, పేరూరు వైద్యాధికారి మధుకర్, రాహిల్, యోషిత, తరుణ్, వైద్య సిబ్బంది సిబ్బంది లకం, ఉన్నారు.

## నాలుగు మండలాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

**ప్రజాపక్షం/వాజేడు:** వాజేడు మండలం ఘనపురం గ్రామంలో సమ్మక్క, సార్లమ్మ జాతర సందర్భంగా నాలుగు మండలాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో మార్చి 12, 13 తేదీలలో నిర్వహిస్తున్నారు. బుధవారం వాలీబాల్ టోర్నమెంట్ను తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జజ్జరి దామోదర్ రావు రిబ్బన్ కటింగ్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు కుర్సం ప్రవీణ్,శాంత కుమారి, పూనెం కృష్ణ బాబు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన బాలకృష్ణను పరామర్శించిన ధనసరి సూర్య

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసర సీతక్క సూచనల మేరకు మంగళవారం రోడ్డు ప్రమాదం లో గాయపడిన జిల్లా ప్రచార కార్యదర్శి రమణక్కపేట సింగల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ ను బుధవారం వరంగల్ లోని లాస్య హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా అయన ను పరామర్శించి రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రెటరీ దనసరి సూర్య పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ, సర్జన్ డాక్టర్ తో మాట్లాడి సకాలంలో సరైన చికిత్స అందించాలి. ప్రత్యేకంగా వైద్యం సేవాలం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగేంద్రబాబు, పాల్గొన్నారు.

## పెద్దపహాడ్ గ్రామంలో నూతన సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని పెద్దపహాడ్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి రూ.6లక్షలతో నూతన సీసీ రోడ్డు పనులకు జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ కొబ్బరి కాయలు కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, బ్లాక్ అధ్యక్షులు మెరుగు బాలరాజుగౌడ్, ఏఎంసీ డైరక్టర్ నామాల శ్రీనివాస్, నాయకులు ప్రకాశ్ యాదవ్, శ్రీలత, శ్రీధర్‌రెడ్డి, మల్లేష్, రాములు, మధుసూధన్, యాదగిరి, బిక్షపతి, జడల మల్లేవం, పాల్గొన్నారు.

## కందిపప్పు సరపరాకు టెండర్లకు కొటేషన్లు అందించాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** కందిపప్పు సరపరాకై టెండర్లకు కొటేషన్లు అందించాలని జిల్లా సంక్షేమాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 695 అంగన్‌వాడి కేంద్రాలకు కందిపప్పు సరఫరాకై జిల్లాలోని 3 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో గల 695 అంగన్వాడి కేంద్రాల వద్దకు ఏప్రిల్ 2025 నుండి మార్చి 2026 సంవత్సర కాలానికి కందిపప్పు కిలో లామినేటెడ్ ప్యాకెట్లతో బయోమెట్రిక్ ద్వారా నేరుగా కేంద్రాలకు సరఫరా చేసేందుకు ఆసక్తి గల సంస్థల సరఫరాదారుల నుండి కొటేషన్స్ అందించాలని కోరారు. సంబంధిత కొటేషన్స్‌ను మార్చి 17లోగా జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు.

## బిఆర్ఎస్, బిజెపిలు జోడేడ్ల బండి ఇవ్వలే, కాంగ్రెస్ పార్టీపై, విమర్శించడం సరికాదు

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** బీఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ, జోడేడ్ల బండి ఇవ్వాలి, కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం సరికాదని, ఎద్దేవ చేశారు. గురువారం, మండలంలోని, కేబీఆర్ ఫంక్షన్ హాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి, సభా అధ్యక్షత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కొల్లూరి శివకుమార్, అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ కేంద్ర మంత్రులు, ఢిల్లీలో ఉండ కంటే హైదరాబాదులో ఎక్కువగా ఉండి, తెల్లారి లేస్తే ప్రెస్ మీట్ లు పెట్టి, పార్టీ విమర్శించే పని తప్ప, వీరిద్దరికీ ఏం పని లేదని, రాష్ట్రానికి, అభివృద్ధి చేసే, కేంద్రం నుండి, ఒక్క నిధి కూడా తీసుకురావడం, సిగ్గుచేటని, కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వారిద్దరూ ఒక పెద్ద దద్దమ్మలని వారిని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కేటీఆర్, హరీష్ రావు, కవిత, లు, అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక, మతిభ్రమించి, పార్టీ అధికారంలో లేక, పిచ్చిగా వాగుతున్నారని, వారిపై మండిపడ్డారు. ఈనెల 16న స్టేషన్ఘన్పూర్ లో జరిగే భారీ బహిరంగ సభను, విజయవంతం చేసేందుకు, ప్రతి ఒక్క కార్యకర్త, రావాలని వారన్నారు. పార్టీలో కష్టపడే వారికి, అవకాశాలు తప్పకుండా ఉంటాయని వారు అన్నారు. ఇటీవల ప్రకటించిన, ఎమ్మెల్సీ అభ్యర్థి లేనని అన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం జరిగిందని, పార్టీ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ జెడ్పిటిసి, గుడి వంశీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు, బు ట్రే రెడ్డి శ్రీలత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర యూత్ కార్యదర్శి, కీసర దిలీప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, బత్తిని అశోక్, జనగామ మార్కెట్ కమిటీ డైరెక్టర్, మోహన్,పార్టీ నాయకులు, వస్తున్నా వస్తున్నా, నాగేందర్, బోయిని రాజు, దూసరి గణపతి, గోసంగి కిష్టయ్య, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న తిమ్మంపేట హెచ్ఎం దామెర శారోన్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని తిమ్మంపేట హెచ్ఎం దామెర శారోన్ మానవత్వం చాటుకోవడం జరిగింది. మండలంలోని లక్ష్మి నాయక్ తండాలో చిట్టిబాబు అనే వ్యకి యాక్సిడెంట్‌లో మృతిచెందడం జరిగింది. మృతునికి కుమారుడు, ఒక కుమార్తె ఉండగా కుమారుడు తిమ్మంపేట పాఠశాలలో 6వ తరగతి చదువుతుండగా విషయం తెలుసుకున్న హెచ్ఎం శారోన్ చలించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి 25కేజీల రైస్ బ్యాగును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంకేశ్వరపు హరిప్రసాద్, జహీరుద్దీన్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఈ నెల 31 వరకు రుసుము చెల్లించి ఎల్ఆర్ఎస్ రాయితీ పొందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ సూచించారు. జిల్లాలో వేగంగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియ జరుగుతుందన్నారు. బుధవారం జనగామ మున్సిపాల్టీని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనాధికారిక లేఅవుట్ ప్లాట్లు, అధికార లేఅవుట్ ప్లాట్లుగా క్రమబద్ధీకరించే ఉద్దేశ్యంతో 2020లో ధరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. క్రమబద్ధీకరణ కోసం 25 శాతం రుసులు చెల్లించాలన్నారు. ఈ నెల 31 వరకు చెల్లిస్తే 25 శాతం రాయితీ వస్తుందన్నారు. వెంటనే భూమి క్రమబద్ధీకరణకు సంబందించి ప్రొసిడింగ్స్ జారీ చేయడం జరుగుతుందన్నారు. మిగిలిన ధరఖాస్తులు సైతం గడవులోపు క్రమబద్ధీకరించుకోవాలన్నారు. స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించిన వారికి క్రమబద్ధీకరణ చేసి ప్రొసిడింగ్స్ జారీ చేస్తామన్నారు. ఎల్ఆర్ఎస్‌పై ధరఖాస్తుదారులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఆస్తి పన్ను వసూళ్ల గురించి చర్చించారు. ప్రతి రోజు ఎనిమిది నుండి 10లక్షల వరకు వసూలు చేయాలన్నారు. అన్ని మండలాల ఎంపిడిఓలను ఎల్ఆర్ఎస్‌పై అలర్ట్ చేశారు.

# మహిళలకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు భరోసా సెంటర్



**ప్రజాపక్షం/ములుగుప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం పోలీస్ మహిళా భద్రతా విభాగంలో భాగంగా మహిళలలో ఆత్మ విశ్వవసాన్ని పెంపొంధించేందుకు భరోసా సెంటర్ లను ఏర్పాటు చేశారు. మహిళలు, పిల్లలూ వృద్ధులు వాళ్లు ఎదుర్కుంటున్న లైంగిక అత్యాచారాలు అరికట్టడమే మనక్షమని భరోసా సెంటర్ ఇంచార్జి ఎస్ఐ యం స్రవంతి అన్నారు. ఆమె మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు మహిళా భరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే వేధింపులకూ సహాయాన్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకోని భాదితులకు వన్ స్టాప్ సొల్యాషన్ గా పనిచేస్తున్నాయి. మహిళలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారిలో భరోసా కల్పించే దిశగా ములుగు లో ఏర్పాటు చేసిన ఈ భరోసా కేంద్రం విజయవంతంగా పనిచేస్తుంది అన్నారు. సమర్ధవంతంగా నిర్వహించేలా ఒకే పై కప్పుకింద వివిధ సేవలను అంధించడంతో పాటు మానసిక చికిత్స, కౌన్సిలింగ్, మెడికల్, లీగల్, ప్రాసిక్యూషన్ సేవలు భరోసా కేంద్రం అందిస్తుంది. ఇటీవల వెంకటాపూర్ (ములుగు) పోలీస్ స్టేషన్ పరిధిలో, మంగపేట, వెంకటాపురమ్ (వాజేడు) పోలీస్ స్టేషన్ ల పరిధిలలో జరిగినటువంటి వివిధ సంఘటనలలో లేకుండా చూస్తామని అన్నారు. డిఎస్పి డిసిఆర్బి కిషోర్ కుమార్ సూచనల మేరకు భరోసా సెంటర్ కో ఆర్డినేటర్, భరోసా సిబ్బంది భాదితులకి ఆర్థిక సహాయం అందజేశారు.

# ఆర్యవైశ్యులు ఐక్యతతో ముందుకు సాగాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ఆర్యవైశ్యులు ఐక్యతతో ముందుకు సాగాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యోఉలు గంగిశెట్టి ప్రమోదు పిలుపునిచ్చారు. బుధవారం బచ్చన్నపేట మండల ఆర్యవైశ్య మహాసభ, నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొడవటూర్ సిద్దులగుట్ట శ్రీ వాసవిని త్యాన్న సత్రంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రమోద్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఐక్యత అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. మహాసభ ఆర్యవైశ్యులకు అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. మండల అధ్యక్షులుగా కొత్తపల్లి రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా పులిగిల్ల కనకయ్య, కోశాధికారిగా కాపర్తి హరిప్రసాద్, ముఖ్య సలహాదారులుగా జిల్లా బుచ్చయ్య, గందె బాలకిషన్, జిల్లా శివకుమార్, పులిగిల్ల అంజయ్య, రామని మదన్, శర్విరాల లక్ష్మి నారాయణ, ఉపాధ్యక్షులుగా పిన్నా సురేందర్, పులిగిల్ల పూర్ణచందర్, పుసనాల రమేష్, బుస్సా ఉప్పలయ్య, జిల్లా రాజేశ్వర్, వీరమల్లయ్య, సహాయ కార్యదర్శిగా మొగుళ్లపల్లి వెంకన్న, దొతుల అజయ్, రాజు, కొత్త శ్రీనివాస్, గౌతు సంతోష్, కందుకూరి శ్రీనివాస్, ఓరుగంటి వెంకటేశం, కాపర్తి జగదీశ్వర్ ఎన్నికకాగా వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షులు జిల్లా రాజేశ్వర్, కార్యదర్శి గన్ను నరసింహులు, బెజుగం బిక్షపతి, లయన్స్ రీజియన్ ఛైర్మన్ పడకంటి రవీందర్, జోన్ ఛైర్మన్ మాశెట్టి వేణుగోపాల్, తెలంగాణ దార్మిక సంస్థ ఛైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది ఎండబట్ల శ్రీధర్‌పై బార్ కౌన్సిల్‌లో ఫిర్యాదు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ కోర్టులో పనిచేస్తున్న న్యాయవాధి ఎండబట్ల శ్రీధర్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని జనగామ పట్టణానికి చెందిన తిప్పారపు ఉపేందర్ అనే వ్యక్తి హైదరాబాద్ బార్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ కిరాయి రౌడీలను వెంటేసుకొని తనను చంపడానికి యత్నించిన కేసులో జైలుకు వెళ్లి బేయిల్‌పై వచ్చిన శ్రీధర్ సాక్షులను భయభ్రాంతులకు గురి చేయడంతో పాటు రెండో సారి కూడా తనపై దాడికి ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఆయనపై హైదరాబాద్ బార్ కౌన్సిల్‌లో ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. ఎండబట్ల శ్రీధర్, అతని అనుచరులపై 427,448,506,330/20 సెక్షన్ల కింద కేసులు ఉన్నాయన్నారు. అదే వ్యక్తి కక్ష సాధింపుతో సాక్షులను బెదిరించడంతో పాటు తనపై మరోసారి దాడిచేసేందుకు ప్రయత్నం చేస్తున్నాడన్నారు. ఈ విషయమై హైదరాబాద్ బార్ కౌన్సిల్‌లో ఫిర్యాదు చేయగా సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఉపేందర్ తెలిపారు.

## మాదిగ ఉపకులాలకు తీవ్ర అన్యాయం చేసిన రేవంత్‌రెడ్డి సర్కార్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మాదిగ ఉపకులాలకు రేవంత్‌రెడ్డి సర్కార్ తీవ్ర అన్యాయం చేసిందని ప్రజాకవి గాయకుడు సురేష్ మహాజన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలుచేస్తామని చెప్పి మాదిగ ఉపకులాలకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. ఇదేందని విద్యార్థి నాయకులు శాంతియుతంగా నిరాహార దీక్షలు చేస్తుంటే పర్మిషన్ ఇవ్వకుండా అక్రమంగా అరెస్టులు చేయడం దారుణమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు చేస్తున్న నియంత చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## బాధిత కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రాజు ఇటీవల మృతిచెందడంతో బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటానన్నారు. కార్యకర్తలందరిని కాపాడుకుంటానని అన్నారు. అదేవిదంగా మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.